



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 94 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | బుధవారం 10 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 94 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | WED 10 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# రిజిస్ట్రేషన్ కాగానే ఆటో మ్యుటేషన్...

## రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రిజిస్ట్రేషన్ కాగానే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి కావాలన్న చంద్రబాబు
- ఏడాదిలోగా రెవెన్యూ శాఖలో సంపూర్ణ ప్రక్షాళన చేపట్టాలని ఆదేశం
- వివాదాస్పద భూముల పరిష్కార అధికారాన్ని ఆర్డీవోలకు బదలాయింపు



హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. భూముల రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే, ఎలాంటి జాప్యం లేకుండా రియల్‌టైమ్‌లో ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ పూర్తయ్యేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల కోసం భూ యజమానులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితికి చరమగీతం పాడాలని స్పష్టం చేశారు. రాబోయే ఏడాది కాలంలో రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని, ఈ ప్రక్రియపై ప్రతినెలా తానే స్వయంగా సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు.మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలపై అధికారులు సీఎంకు వివరించారు.

**ఆర్డీవోలకు కీలక అధికారాలు**

పరిపాలనలో సౌలభ్యం, వేగవంతమైన పరిష్కారం కోసం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వివాదాస్పద భూముల జాబితా (డిస్ప్యూటెడ్ ల్యాండ్స్) నుంచి భూములను తొలగించే అధికారాన్ని

వివరాలు 2లో..



## మన అభివృద్ధి మనమే నిర్దేశించుకోవాలి..

### బయటి శక్తుల ఒత్తిడికి లొంగొద్దు: గౌతమ్ అదానీ

- భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే ఎంచుకోవాలన్న అదానీ
- బయటి శక్తుల ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని పిలుపు
- ఆర్థిక, వనరుల సార్వభౌమత్వమే రెండో స్వాతంత్ర్య సంగ్రామమని వెల్లడి
- పశ్చిమ దేశాల 'కథన వలసవాదం'పై అదానీ విమర్శలు
- ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఎక్సలెన్స్ సెంటర్ ప్రకటన

వివరాలు 2లో..

## విచారణకు డుమ్మా కొట్టి గోల్ఫ్ ఆడుతున్నారా?

### సునీల్ కుమార్‌పై రఘురామ ఫైర్



- విచారణకు అనారోగ్యం సాకు చెప్పారంటూ రఘురామ వ్యాఖ్యలు
- గోల్ఫ్ ఆడుకుంటూ సంతోషంగా ఉన్నారని ఆరోపణ
- ఈ నెల 15న తప్పనిసరిగా విచారణకు రావాలని డిమాండ్
- తన కేసును సుప్రీంకోర్టు కొట్టివేయలేదని స్పష్టీకరణ
- మరో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బెయిల్ కోసం ప్రయత్నాలు
- బెయిల్ వస్తుందని తాను అనుకోవడం లేదన్న రఘురామ

హైదరాబాద్ పెన్ పవర్:తన కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ తీరుపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు హాజరుకా కుండా తప్పించుకునేం దుకు బంధువుల అనారోగ్యం అనే సాకు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆయన గోల్ఫ్ ఆడుకుంటూ సంతోషంగా గడుపుతు న్నారని సంచలన ఆరోపణలు చేశారు. కిడ్నీకి లేజర్ చికిత్స అనంతరం కోలుకుంటున్న రఘురామ, నేడు మీడియా సమావే శంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.విచారణకు హాజరు కావాలని నోటీసులు అందుకున్న సునీల్ కుమార్, తన బంధువులను చూసుకునేందుకు వెళ్లాల్సి

వివరాలు 2లో..



## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

- పౌరసత్వం పొందకముందే ఓటర్ జాబితాలో సోనియా పేరు
- తప్పుడు పత్రాలతో ఓటుహక్కు పొందారని ఆరోపణ
- వివరణ ఇవ్వాలంటూ సోనియాకు ఢిల్లీ కోర్టు ఆదేశం

హైదరాబాద్ పెన్ పవర్:భారత పౌరసత్వం రాకముందే కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీ ఓటు హక్కు పొందారన్న వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోనియా గాంధీకి ఢిల్లీలోని

వివరాలు 2లో..

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే

- నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటని ప్రశ్న
- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా



వివరాలు 2లో..

## ఇండిగోను తక్షణమే జాతీయం చేయండి

- విమానాల రద్దు, ఆలస్యంపై ఇండిగోకు కేంద్రం షాక్
- ఫ్లైట్ స్లాట్లలో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- ఇండిగో యాజమాన్యం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందన్న నారాయణ



హైదరాబాద్ పెన్ పవర్:ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా వందలాది విమానాలను రద్దు చేయ డం, ఆలస్యంగా నడపడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో డైరెక్టరేట్

వివరాలు 2లో..



## భారత బియ్యంపై ట్రంప్ సుంకాల వార్నింగ్..

### భారం అమెరికన్లకే అంటున్న ఎగుమతిదారులు!

- ఇప్పటికే దిగుమతి బియ్యంపై 40 శాతం సుంకం విధిస్తున్న అమెరికా
- అయినా తగ్గని బియ్యం ఎగుమతులు
- పెరిగిన సుంకాలను వినియోగదారులపై వేస్తున్న అక్కడి రిటైలర్లు

వివరాలు 2లో..

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

### నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు



- ఇండిగో వైఫల్యాలపై కేంద్రం కఠిన వైఖరి
- ప్రణాళికా లోపాలను ఉపేక్షించేది లేదన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్
- రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- మంత్రి ప్రకటన తర్వాత సభ నుంచి విపక్షాల వాకౌట్

హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని, అయితే ప్రణాళికా

వివరాలు 2లో..

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్
- ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ
- ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ
- దేశంలోని వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా

వివరాలు 2లో..

## అనిల్ అంబానీ కుమారుడిపై సీబీఐ కేసు

- అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్‌పై సీబీఐ కేసు
- రూ.228 కోట్ల బ్యాంకింగ్ మోసానికి సంబంధించిన వ్యవహారం
- యూనియన్ బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో జై అన్మోల్ అంబానీ



హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అం బానీ కుమారుడు జై అన్మోల్ అనిల్ అంబానీపై సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు సంబంధించిన బ్యాంకింగ్ మోసం కేసులో ఆయనపై ఈ చర్యలు తీసుకున్నారు. అనిల్ అంబానీ కుమారుడిపై క్రిమినల్ కేసు నమోదు కావడం ఇదే మొదటిసారి. యూనియన్ బ్యాంక్

వివరాలు 2లో..

## ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు

- ఏపీకి 8 మంది కొత్త ఐఏఎస్ అధికారుల కేటాయింపు
- కొత్త జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు అధికారులు
- ఏపీకి చెందిన ఇద్దరు అధికారులకు ఇతర క్యాడర్ల కేటాయింపు

హైదరాబాద్ పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 బ్యాచ్‌కు చెందిన 8 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ




వివరాలు 2లో..



## తెలంగాణను మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో పెట్టే కుట్ర జరుగుతోంది

- కేసీఆర్ సాధించిన తెలంగాణ దోపిడీ దొంగల పాలైందన్న వేముల
- రాష్ట్రంలో రాక్షసుల, రాబందుల పాలన కొనసాగుతోందని మండిపాటు
- వేల కోట్ల విలువైన భూములు అమ్మడమే సీఎం పని అని ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన డిసెంబర్ 9 ప్రకటన తెలంగాణ ఉద్యమాన్ని చారిత్రక మలుపు తిప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం

**తాడేపల్లిగూడెం డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, రాజమహేంద్రవరం ఒప్పందం.**

**ఎమ్ వో యూ ద్వారా తూర్పు గోదావరి జిల్లా హార్టికల్చర్ రంగంలో నూతన అధ్యాయానికి ఆవిష్కరణ జిల్లా కలెక్టర్, కీర్తి చేకూరి.**




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.** ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా హార్టికల్చర్ యూనివర్సిటీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు జిల్లా కలెక్టర్, కీర్తి చేకూరి పేర్కొన్నారు.

మంగళవారం తాడేపల్లిగూడెం మండలం, వెంకటరామన్న గూడెం గ్రామంలో ఉన్న డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీలో, రాజమహేంద్రవరం రూరల్, బొమ్మూరులో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్తో సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కోసం ఒక ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేందుకు మరియు వినియోగదారులకు అందించే విధానాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లా హార్టికల్చర్ రంగంలో మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండు సంస్థల సహకారం ద్వారా వ్యాపారం చేసుకోవడం హార్టికల్చర్ ఉత్పత్తులపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక బ్రాండింగ్ తీసుకుని రావడం వ్యాపారస్తులు ఉత్పత్తులను తక్కువ ధరలకు తీసుకొని, ఎక్కువ లాభాలు పొందే విధంగా చర్యలు చేపడుతున్నారని వివరించారు. అలాగే, వినియోగదారులకు ఎగుమతి చేయడానికి అవకాశాలు కల్పించే విధంగానూ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లాలోని వ్యవసాయం, తోటివనరుల సామర్థ్యాన్ని వివరించారు. గోదావరి నీటి వనరులతో జిల్లా ప్రాంతాలు పచ్చని, సారవంతమైన భూములు కలిగి ఉన్నాయని, వ్యవసాయం%–%హార్టికల్చర్ రంగాల్లో విస్తృత అవకాసాలు ఉన్నాయని తెలిపారు. విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి అత్యంత అవసరం, ఇది రైతుల ఆదాయాన్ని పెంచి, పెట్టుబడులను ఆకర్షిస్తుందని చెప్పారు. కోకో సాగు, ఆయిల్‌పామ్ సాగు విస్తరించి ఖర్చు తక్కువ చేసే పరిష్కారాలు అందిస్తున్నట్లు వివరించారు.

అదనంగా, అరటి ఆకుల ఎకో–ఫైబర్, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె, జీడిపప్పు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులు స్థానిక పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతాయని, గ్రామీణ ఉపాధి మరియు జిల్లాలో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తాయని తెలిపారు.

డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు మరియు డైరెక్టర్ డాక్టర్ కే. ధనుం జయరావు పాల్గొని, జిల్లాలో ఇన్నోవేషన్ "ఎకో–సిస్టమ్"ను మరింతగా ప్రోత్సహించే విశేషమైన ముందడుగు అని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా జిల్లా యువత, రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం, అగ్రశ్రేణి సాంకేతిక పరిజ్ఞానం మరియు మార్కెటింగ్ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు.

ఒప్పందం అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఉద్యాన కళాశాలలోని పంట కొత, యాజమాన్య పరిశోధన స్థానం, విద్యార్థుల అభ్యాస పూర్వక విద్యా ప్రమాణాలు, జీవన ఎరువుల తయారీ కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఇంకుబేషన్ సెంటర్ ను సందర్శించారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో పాటు జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లికార్జున రావు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నోడల్ అధికారి టి.వి. సూర్య ప్రకాష్, సిబ్బంది పాండురంగ, చిన్ని ప్రకాష్, అరుణ, గాయత్రి, సుల్తాన్ బీబీ తదితరులు పాల్గొన్నారు.

## సన్‌రైజ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 9:** కాకినాడ సన్‌రైజ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డా. అడ్డాల సత్యనారాయణ, డా. బొండ సూర్యరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బొండ సూర్యరావు మాట్లాడుతూ, 2003 అక్టోబర్ 31న ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని ఆమోదించిందని, అది 2005 డిసెంబర్‌లో అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న ఈ దినోత్సవం నిర్వహించ బడుతుందని తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, అవినీతి కారణంగా పేదల జీవన ప్రమాణాలు దిగజారతాయని, మౌలిక వసతుల వైఫల్యం, పరిపాలనలో అక్రమాలు, మార్కెట్ అనిశ్చితి, మానవ హక్కుల ఉల్లంఘనలు వంటి పలు సమస్యలు ఉత్పన్నమవుతాయని చెప్పారు. అవినీతి నిర్మూలనలో ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, పౌరులందరూ సమిష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. అవినీతి అనేది అధికార దుర్వినియోగం, లంచాలు, మోసాలు వంటి వాటి రూపంలో సమాజ నైతిక విలువలను దెబ్బతీస్తుందని డా. అడ్డాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**ఆలమూరు, పెన్ పవర్ డిసెంబర్ 09 :** పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు దాడిచేసి అరెస్టు చేశారు. ఈ ఘటన ఆలమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చొప్పెల్ల గ్రామంలో ఖాళీ స్థలంలో ఇద్దరు వ్యక్తులు పేకాడుతున్నట్లు సమాచారం అందిందని, ఈమేరకు తమ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ఇద్దరిపై దాడి చేశామన్నారు. ఈ దాడులలో వారి నుంచి రూ.1610 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆక్రమణల చెరలో నల్లల తమ్మయ్య చెరువు.



సాగునీరు అందక పంటలు నష్టపోతున్న రైతులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 9:** మండల పరిధి యర్రవరం గ్రామం కు చెందిన నల్లల తమ్మయ్య చెరువు ఆక్రమణలకు గురైంది. దీంతో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించే చెరువు విస్తీర్ణం తగ్గింది. దీంతో వర్షాకాలంలో చెరువుకు నీరు చేరినప్పటికీ అది కేవలం రెండు మూడు నెలలకు మాత్రమే రైతులకు సాగునీరుగా ఉపయోగ పడుతుంది. నల్లల తమ్మయ్య చెరువు 654 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. కానీ ఇటీవల చెరువు ఆక్రమణలకు తోడు, చెరువులో మట్టి పూడికలు తీయకపోవడంతో చెరువులో మెరక ఏర్పడింది. చెరువులో ఉండాల్సిన నీటి కంటే చాలా తక్కువ సామర్థ్యంతో నీటి నిల్వలకు పరిమితమైంది. ఫలితంగా ఒక పంటకు నీరు అందిస్తే రెండవ పంటకు రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితికి చేరుకుంది. సుమారు 35 ఎకరాల విస్తీర్ణంతో ఏర్పడ్డ నల్లల తమ్మయ్య చెరువు 654 ఎకరాలకు సాగునీరు అందించేది. చెరువు ఆక్రమణలకు గురై కేవలం 10 ఎకరాల విస్తీర్ణానికి పరిమితమైంది. దీంతో చెరువు ఏర్పడ్డ లక్ష్యం నెరవేరడం లేదు. రైతులు నీటి ఎద్దడితో పంటలను నష్టపోతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, మండలంలో రికార్డు స్థాయిలో ఉపాధి హామీ పనులు జరిగాయని నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ నల్లల తమ్మయ్య చెరువు లో మట్టిపూడికలు తీసి గట్ల బలపరిచే చర్యలు పట్ల నీటి యాజమాన్య సంఘాల నేతలు గాని, పాలకులు గాని పట్టించుకోకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యమే అని రైతులు వాపోతున్నారు. అసలే వ్యవసాయరంగం అన్ని వనరులు ఉన్నప్పటికీ పంట నష్టాలను రైతులు చవిచూస్తున్నారు. అటువంటిది అరకొరగా నీరు అందించే నల్లల తమ్మయ్య చెరువు ఆయకట్టు క్రింద ఉన్న 654 ఎకరాల రైతాంగం మరింకెన్ని కష్టాలు చవిచూస్తున్నారో చెప్పనక్కర్లేదు. ఇంకా వివరాల్లోకి వెళితే రైతులు మాటల్లోనే నల్లల తమ్మయ్య చెరువు పల్లపు, మెరక, నీటి సరఫరా అయ్యే కుచాలు శిధిలావస్థకు గురి అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 654 ఎకరాల వ్యవసాయ పంట పొలాలకు ఈ చెరువు ద్వారాసాగు నీరందేదని తెలిపారు. రాను రాను ఈ చెరువు పొర్లు, పల్లపు, మెరక కుంచాలు శిధిలం అవుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించకపోవడం శ రైతులు వాపోతున్నారు. పర్యవేక్షణ లోపంతో నల్లల తమ్మయ్య చెరువు గురవుతుందని రైతు మైరాల కనకారావు ఆరోపిస్తున్నారు. వర్షాకా లంలో పంటలు మునిగిపోవడం, వృధాగా దిగువ ప్రాంతాలకు నీరు పొర్లిపోవడం, గట్ల పటిష్టత లేక అనేక చోట్ల లీకులు, నీటి ఎద్దడి సమయంలో చెరువులో నీళ్లు లేకపోవడం , పంట కాలువలు పూ డికలు తీయకపోవడం , చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగించకపోవడం తదితర అనేక సమస్యల తో సతమతమ వుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. యర్రవరం నుండి పేరవరం గ్రామానికి రైతులు రాకపోకలు జరిపేందుకు ఈ చెరువు వద్ద చెక్ డాం కడితే రెండు గ్రామాలు రైతులకు వ్యవసాయ పనులకు పొలానికి వెళ్లడానికి వీలుగా ఉంటుందని సూచించారు. చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను తొలగించి, ఉపాధి హామీ పనుల ద్వారా చెరువు గర్భంలో మట్టిని తవ్వి గట్లను పటిష్టం చేయాలని, సర్వే నిర్వహించి చెరువు పూర్తి విస్తీర్ణాన్ని ఆక్రమణల చెర నుంచి విడిపించి, చెరువుకు నిర్వహించవలసిన మరమ్మతులు చేపట్టి రైతులకు నీరదించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు నీరుకొండ అర్జున్ రావు, సేనాపతి సుబ్రహ్మణ్యం, నీరుకొండ కొండలరావు, మొల్లేటి రాముడు తదితరుల తో పాటు పలువురు రైతుల కోరుతున్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి నూతన డైరెక్టర్ గా సలాది..



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 09:** ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన మరో తిరుమలగా దినదినాభివ ృద్ధి చెందుతున్న, స్వయంభుగా వెలిసిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలకమండలిని మంగళవారం అధికంగా ప్రకటించింది. ఆలమూరు మండల పెదపళ్ళ గ్రామానికి చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, సలాది నాగేశ్వరరావు నియామితులైనారు. ధర్మకర్తల సభ్యుడు గా నియమితులైన సలాది మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎన్డీయే కూటమి నేతలకు, ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనందరావు, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా 'వన్ నేషన్ - వన్ పోర్ట్ ప్రాసెస్' అమలు

**పారదర్శకత, సామర్థ్యానికి పెద్దపీట**

**ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర మంత్రి సోనోవాల్ వివరణ**



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 9:** దేశంలోని అన్ని ప్రధాన, చిన్నతరహా పోర్టుల కార్యకలాపాలను ఏకరీతిలో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ నేషన్ – వన్ పోర్ట్ ప్రాసెస్" సంస్కరణలపై కీలక వివరాలు వెలువడ్డాయి. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు మంగళవారం పోర్టులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానం ఇచ్చారు.

పోర్టుల డిజిటల్ వ్యవస్థలు, నియంత్రణ ప్రామాణీకరణ, డాక్యుమెంటేషన్ తగ్గింపు, లాజిస్టిక్స్ సరళీకరణ వంటి అంశాలను సమగ్రీకరించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. సాగర్ సేతు%–%నేషనల్ లాజిస్టిక్స్ పోర్టల్ అప్‌గ్రేడ్ పనులు వేగంగా సాగుతున్నాయని, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, పోర్ట్ హెల్త్ సంస్థ, డీజీఎస్‌షిప్పింగ్ వంటి కీలక విభాగాలు ఒకే వేదికపై అనుసంధానం చేయబడుతున్నాయని పేర్కొన్నారు.

అమలుతో డాక్యుమెంటేషన్‌లో 33% తగ్గింపు, కార్గో హ్యాండ్లింగ్ వేగవంతం, లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గింపు వంటి ప్రయోజనాలు లభించనున్నాయని మంత్రి వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారత పోర్టుల పోటీ శక్తి పెరిగే అవకాశముందని తెలిపారు. ఈ సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ పోర్టులను కూడా కలుపుకుని దేశంలోని ప్రతి పోర్టుకు వర్తిస్తాయని మంత్రి స్పష్టం చేశారు.

# భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:** భారత ఆర్థిక వ్యవస్థను బోలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.

ప్రతి ఇంటా స్వదేశీ,ఇంటింటా స్వదేశీ,,

ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం కిర్లంపూడి మండలం, పాలెం గ్రామంలో నిర్వహించారు.కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో, జగ్గంపేట నియోజవర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ పర్యవేక్షణలో, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో స్వదేశీ గురించి ప్రతిజ్ఞ చేయడం, ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ ఆత్మ నిర్బర్ భారత్ అంటే స్వావలంబన భారతదేశం అని అర్థం. ఈ పథకం ప్రకారం, భారతదేశం దేశీయ ఉత్పత్తులు, సేవలపై ఆధారపడి, ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

స్వదేశీ పరిశ్రమల ప్రోత్సాహం,

దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం దేశీయంగా వస్తువులను ఉత్పత్తి చేయడం, దిగుమతులపై



ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద భారతి స్వామీజీ , బిజెపి సీనియర్ నాయకులు అనపర్తి వెంకటేశ్వరరావు, అల్లు శివరామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, బొడ్డేటి బాబురావు, బూత్ అధ్యక్షులు బొడ్డేటి చిన్నబ్బాయి, కార్యదర్శి బుద్ధ సత్యనారాయణ, ఆడారి రామచంద్రరావు, కోటేశ్వరరావు, బిజెపి మహిళ కార్యకర్తలు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి



**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 9:**

రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి (మండపేట) మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం పట్టణంలోని 2, 4 బూత్‌ల పరిశీలకురాలిగా పార్టీ అధిష్ఠానం నియమించిన నేపథ్యంలో, ఆమె అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను కలిసి పలు అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీ బలోపేతం కలిగే విధంగా కృషి చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, స్థానిక నాయకులు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 9:**ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఈఓలు వర ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి డా. సలీం బాషా, మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్, ఐఈఆర్ టీమ్, వాడపల్లి దేవస్థాన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

దివ్యాంగ విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని, పౌష్టికాహారం, పరిశుభ్రత పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అధికారులు సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. దాతలకు సత్కారం నిర్వహించగా, డొక్కా సీతమ్మ సేవా సమితి విందు భోజనం ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐఈఆర్ టీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 9:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు.ఉత్సవాల మొదటి రోజున భాగంగా గోపూజ, గోప్రదక్షిణం, విశ్వక్సేన పూజ, పుణ్యవచనం వంటి కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఋత్వికులు స్వామివారి దీక్షాధారణ, స్నపన కార్యక్రమం, అకల్మష హోమంను వైదిక మంత్రోచ్చారణలతో నిర్వహించగా, ఆలయ వాతావరణం పవిత్రంగా మారింది.

తరువాత మేళతాళాల మధ్య పుట్టమట్టి తెచ్చే పురాతన సంప్రదాయంను ఘనంగా నిర్వహించారు. యాగశాలలో అంకురార్పణ, వాస్తుపూజ, శాంతి హోమాలు జరుగగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.

సాయంత్రం స్వామివారికి నీరజన, మంత్రపుష్పాలు సమర్పించగా, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పవిత్రోత్సవాల తొలి రోజు కార్యక్రమాలు భక్తి, వైభవాలతో నిర్వహించబడటంతో ర్యాలి గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# బొలిశెట్టిని అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

- తాడేపల్లిగూడెం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం
- తాడేపల్లిగూడెం నియోజకవర్గ రోడ్లు వేయుటకు నిధులు మంజూరుకు హామీ ఇచ్చిన సీఎం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**సోమవారం వెలగపూడి అమరావతి సచివాలయం సీఎంఓ బ్లాక్ వన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కలిశారు ఈ సందర్భంగా పి ఫోర్ లో భాగంగా తాడేపల్లిగూడెంలో అభివృద్ధి చేస్తున్న ఇండోర్ స్టేడియం, జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణం అభివృద్ధి, కడకట్ల 32 వ వార్డు నందు స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. త్వరలోనే పూర్తికానున్న అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు చంద్రబాబు నాయుడిని ఆహ్వానించారు ఇదే సందర్భంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం రోడ్ల దుస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను



ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు సొంత నిధులతో పి ఫోర్ లో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేస్తు మరియు ప్రజలను భాగస్వాములు చేస్తున్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టితో పాటు పాలూరి వెంకటేశ్వరరావు,,బేతిన సాయి గిరిధర్, పసుపర్తి రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు మొండి చేయి చూపిస్తున్న తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంక్

- లోన్ కి 1బి కుదరదు, పాస్ బుక్ కావాలి




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:**ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బ్యాంకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచిస్తున్నారు. మండల కేంద్రమైన తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంకులో రైతులకు మొండి చేయి చూపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే ఒక రైతు తన భూమిని తాకట్టు పెట్టుకోవడానికి కోఆపరేటివ్ బ్యాంక్ ని సంప్రదించడం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంక్ సూపర్వైజర్ లోన్ ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే 1బి, అడంగల్, ఈసీ, ఎస్ఆర్ఓ దగ్గర నుండి పొలం వ్యాల్యూ సర్టిఫికెట్, లీగల్ ఒపీనియన్ అన్ని తీసుకొని రమ్మని అని చెప్పడం జరిగింది. ఆ రైతు సూపర్వైజర్ కి అన్ని కాగితాలు సబ్మిట్ చేశారు. తీరా బ్యాంక్ మేనేజర్ వద్దకు ఫైల్ వెళ్లగా పాస్ పుస్తకాలు కావాలని అడిగారు. ఆ రైతు విఆర్వో కి ఫోన్ చేయగా, ఈ మధ్య కాలంలో వచ్చిన పాస్ పుస్తకాలు మా దగ్గరే ఉన్నాయి, కానీ ప్రభుత్వం ఇంకా రైతులకు ఇవ్వమని చెప్పలేదని చెప్పారు. అలాంటప్పుడు రైతులకు పాస్ పుస్తకాలు అయినా ఇవ్వాలి, లేకపోతే 1బి మీద అయిన రైతులకు లోన్ ఇవ్వాలని చాలా మంది అంటున్నారు. ఆ రైతు లోన్ కోసం కాగితాల ఖర్చుల నిమిత్తం నగదు వృధా, అమూల్యమైన సమయం వృధా అయ్యింది. తాళ్లపూడి కోఆపరేటివ్ బ్యాంకు మీద పై అధికారులు దృష్టి సారించాలని, అదేవిధంగా తగి న్యాయం చేయాలని రైతు కోరుకుంటున్నాడు.

# తాడేపల్లిగూడెం టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**

తాడేపల్లిగూడెం టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ రోడ్డు లో టాక్సీ స్టాండ్ నందు జరిగాయి. ఈ టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ ఎన్నికల్లో నూతన ప్రెసిడెంట్ గా పజ్జూరి రమేష్, వైస్ ప్రెసిడెంట్ కడవకోలును సతీష్, సెక్రటరీ గా ఉల్లంకల చిన్న, జాయింట్ సెక్రటరీ అరిమెల్లి చిన శ్రీను, ట్రెజరర్ గముచ్చర్ల నాగ వెంకట సత్య శ్రీనివాస్, ఆర్గ్నిజిరర్ గా ఎల్లాసత్యనారాయణ , మెంబర్ల ఎన్నుకొన్నారు. యూనియన్ పెద్దలు మాట్లాడుతూ సీనియర్లు దగ్గరుండి యూవత కు చురుగ్గా పనిచేస్తారు అని అని ముందు ఉండి నడిపిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పెద్దలు, చితికన శ్రీను,మేకసాయి, వేము రాధ, వర్రీ రాము,యతాం వెంకటేశ్వరరావ్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ లో రైతులకు పుష్కలంగా ఎరువులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9:**జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైందని, ఈ సీజన్‌లో రైతాంగం వరి పంటను సాగు చేసే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు తెలిపారు.

జిల్లాలో రబీ కాలంలో మొత్తం 60,000 హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించా మన్నారు. ఇందులో సుమారు 40 శాతం వెదజల్లే విధానం (బ్రాడ్‌కాస్టింగ్) ద్వారా సాగు చేసే అవకాశం ఉందన్నారు. రాజానగరం మండలంలో 70 హెక్టార్లలో వరి నారును వేశారు. కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లో సుమారు 20శాతం నారుమడులు వేసినట్లు వివరించారు.

రబీ మొత్తం పంటల కొరకు కావలసిన ఎరువుల ప్రణాళిక సిద్ధం చేశామని, ఈ సీజన్‌లో అన్నిరకాల ఎరువులు కలిపి 1,15,000 మెట్రిక్ టన్నులు అవసరం ఉన్నప్పటికీ , 37,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు.

యూరియా 16,000 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా, ప్రస్తుతం 8,000 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఇబ్బందులు రాకుండా సమృద్ధిగా నిల్వ కల్పించామన్నారు. పి ఏ సి ఎ ల ద్వారా 70 శాతం, మార్క్‌ఫెడ్ , ప్రైవేట్ ద్వారా 30శాతం రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టామన్నారు.

# ఏపీ నిట్ ఆచార్యులను వరించిన అవార్డులు

- అవార్డుగ్రహీతలను అభినందించిన ఇంచార్జ్ డైరెక్టర్, రిజిస్టర్.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**తాడేపల్లిగూడెం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో సేవలందిస్తున్న ఇద్దరు ఆచార్యులతోపాటు ఒక విద్యార్థినికి అవార్డులు వరించాయి. ఆయా అవార్డులను వేర్వేరు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో వారు అందుకున్నారు. సంస్థలోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులు డాక్టర్ రఫీ మొహమ్మద్ హైదరాబాద్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్స్ (ఐఐఎం) నిర్వాహకుల నుంచి బెస్ట్ స్టూడెంట్స్ ఆఫ్లియేట్ చాప్టర్ అవార్డును, ఇదే విభాగానికి చెందిన విద్యార్థిని జయస్మితా కే ప్రతాన్ బెస్ట్ స్టూడెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్ నిర్వాహకులు ఈ నెల 4 నుంచి 6 వరకు హైదరాబాదులో నిర్వహించిన 79వ వార్షిక సాంకేతిక సమావేశంలో ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ బి.ఎస్.మూర్తి, ఐఐఎం వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్ (ఎన్.ఎఫ్.సి)డాక్టర్ కమల్ కపూర్, మిదాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.నారాయణ మూర్తి చేతులమీదుగా పురస్కారాలను అందుకున్నారు. స్టూడెంట్స్ చాప్టర్ యాక్టివిటీస్ లో దేశంలోనే అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు డాక్టర్ రఫీ మొహమ్మద్, దేశంలోని అన్ని ఎన్.ఐ .టీలు, విశ్వ విద్యాలయాల్లోను 2025 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ చూపినందుకు జయస్మితా కే ప్రతాన్ అవార్డులను అందుకున్నారు. వీరితోపాటు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గుగులోతు సంతోష్ కుమార్

చంద్రదీప్ సోలార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిడిఎస్ఆర్ఐ), తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టిఏఎస్కె) ఐ ఈఈఈ హైదరాబాద్ సెక్షన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈ నెల 5న నిర్వహించిన సమావేశంలో ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఎం.ఎస్.స్వామినాథన్ గ్రీన్ ఎక్సలెన్స్ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అందుకున్నారు. విద్యుత్ వాహనాలకు సంబంధించిన బ్యాటరీ నాణ్యతా ప్రమాణాలు, బ్యాటరీ కాలపరిమితిని పెంచటం వంటి అంశాలపై డాక్టర్ సంతోష్ కుమార్ చేస్తున్న పరిశోధనలకు మెచ్చుకుని ఈ అవార్డును అందజేశారు. అవార్డుగ్రహీతలను ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ సందీప్, డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమబిందు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తమ సంస్థకు చెందిన ఆచార్యులు, విద్యార్థిని అవార్డులు అందుకుని సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేయటం తమకెంతో గర్వకారణంగా ఉందని వివరించారు.

డాక్టర్ రఫీ మొహమ్మద్ విద్యాభ్యాసం, అవార్డులిలా...

ఈయన స్వస్థలం విశాఖపట్నం. బీటెక్, ఎంటెక్, పీహెచ్ డి కోర్సులను ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పూర్తి చేశారు. 2016లో ఏపీ నిట్ లో అధ్యాపక వృత్తిని చేపట్టారు. మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా రెండు పర్యాయాలు సేవలందించారు. ప్రస్తుతం ఐఐఎం విశాఖపట్నం చాప్టర్ వైస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం నుంచి కొనసాగుతున్నారు. 2018లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ వెల్డింగ్ నుంచి ఐ.టి మిర్చందాని మెమోరియల్ రీసెర్చ్ అవార్డును, అదే సంస్థ నుంచి వీనస్ వైర్స్ అవార్డులను అందుకున్నారు. 2023లో అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్ ప్రొటెక్షన్ అండ్ పెర్ఫార్మన్స్ ఇండియా నుంచి కొరోషన్ అవేర్నెస్ అవార్డును అందుకున్నారు.

డాక్టర్ సంతోష్ కుమార్ విద్యాభ్యాసం, అవార్డులిలా....

ఈయన స్వస్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరంగల్. ఈయన జేఎన్టీయూ హైదరాబాద్లో పిహెచ్డిని పూర్తి చేశారు. 2011లో హైదరాబాదులోని ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్లో అధ్యాపక వృత్తిని చేపట్టారు. ఏపీ నిట్ ఆచార్యునిగా 2019లో వచ్చారు. అసోసియేట్ డీన్ గా సేవలందించారు. ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. 2018లో యంగ్ ఇంటర్నేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గౌరవ్ అవార్డును, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యంగ్ ఇంజనీర్ అవార్డును, 2025లో సింగపూర్ లోని నాన్యాంగ్ టెక్నాలాజికల్ యూనివర్సిటీ నుంచి యంగ్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు.



# భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:** భారత ఆర్థిక వ్యవస్థను బోలోపేతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.

ప్రతి ఇంటా స్వదేశీ,ఇంటింటా స్వదేశీ,,

ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం కిర్లంపూడి మండలం, పాలెం గ్రామంలో నిర్వహించారు.కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో, జగ్గంపేట నియోజవర్గం ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ పర్యవేక్షణలో, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో స్వదేశీ గురించి ప్రతిజ్ఞ చేయడం, ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ ఆత్మ నిర్బర్ భారత్ అంటే స్వావలంబన భారతదేశం అని అర్థం. ఈ పథకం ప్రకారం, భారతదేశం దేశీయ ఉత్పత్తులు, సేవలపై ఆధారపడి, ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

స్వదేశీ పరిశ్రమల ప్రోత్సాహం, దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం దేశీయంగా వస్తువులను ఉత్పత్తి చేయడం, దిగుమతులపై ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద భారతి స్వామీజీ , బిజెపి సీనియర్ నాయకులు అనపర్తి వెంకటేశ్వరరావు, అల్లు శివరామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, బొడ్డేటి బాబురావు, బూత్ అధ్యక్షులు బొడ్డేటి చిన్నబ్బాయి, కార్యదర్శి బుద్ధ సత్యనారాయణ, ఆడారి రామచంద్రరావు, కోటేశ్వరరావు, బిజెపి మహిళ కార్యకర్తలు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కోనసీమ వాడపల్లి దేవస్థానానికి నూతన ట్రస్ట్ బోర్డు నియామకం

* ప్రభుత్వం ఉత్తర్వులు జారీ - చైర్మన్‌తో కలిసి 17 మంది సభ్యులు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 9:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, భక్తుల సేవా కార్యక్రమాల పురోగతికి ప్రభుత్వం కొత్త ట్రస్ట్ బోర్డును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌తో పాటు మొత్తం 17 మంది సభ్యులను నియమిస్తూ, వారి పదవీకాలాన్ని రెండేళ్లుగా నిర్ణయించింది.

దేవస్థానం పరిపాలనను మరింత పారదర్శకంగా, సేవామార్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఈ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుందని అధికారులు తెలిపారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు, ఆలయ అభివృద్ధి పనులు, ఉత్సవాల నిర్వహణ వంటి విషయాల్లో కొత్త బోర్డు బాధ్యతలు చేపట్టనుంది.

కొత్తగా నియమితులైన ట్రస్ట్ బోర్డు సభ్యులు: 1. ముదునూరి వెంకటరాజు,
2. చలుమూరి రాంబాబు,
3. గంగవరపు పద్మావతి, 4. కాసా చాముండేశ్వరి,
5. కొల్లుబోయిన శ్రీనివాసరావు,
6. పెండెం కుమారి,
7. పెండ్యాల భవాని,
8. సల్లాది నాగేశ్వరరావు,
9. సరెల్ల సరిత,
10. యెపుగంటి విజయ కుమారి, 11. చింతపల్లి సత్యనారాయణ,
12. తమ్మన సాయి ప్రసాద్,
13. ఎల్లమిల్లి చంద్రకుమారి,
14. కొండపల్లి రామచంద్రరావు,
15. సిష్ట సూర్య కుటుంబ రావు
16. దాలిపర్తి శ్రీ లక్ష్మి, 17. గోసాల అప్పలనరస

కొత్త ట్రస్ట్ బోర్డు బాధ్యతలు స్వీకరించడంతో వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి వేగం పెరగాలని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల పక్షం నిలబడి జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి. శాసనసభ్యులు బొలిసిటీ శ్రీనివాస్.

* సుమారు 100 మంది అనుచరులతో తెన్నేటి జగ్జీవన్ జనసేనలో చేరిక....



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త ప్రజల పక్షం నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్ సుమారు 100 మందికి పైగా అనుచరులతో కలిసి నేడు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జన సేన తీర్థం పుచ్చుకున్నారు. వారంగారిని శాసన సభ్యులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాల పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని అటువంటి పార్టీని విడనాడి జనసేన పార్టీని ఎంచుకోవడం హర్షనీయం అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీరని అన్యాయం చేసిన జగన్ కు ఎన్నికల ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. పార్టీలో చేరిన క్రొత్త వారందరూ కుటుంబ సభ్యులుగా మెలగాలని వారందరినీ సీనియర్ నాయకులు గౌరవంగా ఆహ్వానించాలని కోరారు. నేటి రాజకీయాలకు తలొగ్గి తాను ఎవొక్కరి పైన కక్షపూరిత చర్యలు చేయలేదని అటువంటి వారిని తాను దరిచేరనీయనని అన్నారు. తనపై విమర్శలు గుప్పిస్తున్న వారిని ఏనాడు తాను కించపరచలేదని, ఇప్పటికైనా వారు బిద్ది తెచ్చుకుని ప్రజల పక్షాన నిలబడి వారి అవసరాలను తన వద్ద ఉంచితే నియోజకవర్గ అభివృద్ధి చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ శాసనసభ్యుల వారితో పాటు జనసేన పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, %ూవీజ% చైర్మన్ చాపల మంగా రమేష్, జిల్లా కార్యదర్శి శ్రీ మద్దాల మణికుమార్, శ్రీ పాలూరి వెంకటేశ్వరరావు, శ్రీ మైలవరపు పెదబాబు, శ్రీ మైలవరపు రాజేంద్రప్రసాద్, %ూవీజ% డైరెక్టర్స్ శ్రీమతి మద్దాల లక్ష్మీ ప్రసన్న, శ్రీ కామిశెట్టి శ్రీనివాస్, శ్రీ దస్తగిరి, శ్రీమతి పెంట రాజేశ్వరి, జట్లపాలెం ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి కట్టుబొయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్ దంపతులు, శ్రీ నీలపాల దినేష్, శ్రీ యంత్రపాటి రాజు, శ్రీ బైనపాలెపు ముఖేష్, శ్రీ అడ్డగార్ల సురేష్, శ్రీ దారపురెడ్డి శ్రీనివాస్ లతో పాటు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం లో పెద్ద ఎత్తున్న పాల్గొన్నరు.

# స్క్రబ్ టైఫాస్ కీటకం పట్ల అప్రమత్తంగా ఉండండి.. అడ్డతీగల సి.హెచ్.సి కౌన్సిలర్ నారే.వాసు...

**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్09:** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో
స్క్రబ్ టైఫస్ పై మంగళవారం అవగాహనా కార్యక్రమం కౌన్సిలర్ నారే. వాసు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ కౌన్సిలర్ వాసు మాట్లాడుతు, చింతూరు మండలం లొ తొలి స్క్రబ్ టైఫస్ కేసు కొత్తపల్లి లొ ఒక వ్యక్తి కీ పాజిటివ్ వచ్చిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,వ్యవసాయ పనులు చేసుకునే వారు అదే విధంగా రాత్రి సమయంలోప్రయాణాలు చేసేవారు,అడవిలోకి వెళ్లి కట్టెలు తీసుకునే సమయంలో, అ జాగ్రత్తగా ఉండకుండా ఏమాత్రం ఎటువంటి పురుగు కుట్టిన, ఒంటిమీద దద్దుర్లు వచ్చిన,జ్వరం, అలసట దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యలను సంప్రదించడం మంచిదని వాసు తెలిపారు. గ్రామాల్లో పొలాల్లో ఇవి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అలానే బట్టలు దులిపి వాడుకోవడం, బూట్లు ధరించేటప్పుడు చూసుకోవడం, మంచం మీద దిండ్లు శు భ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని వాసు తెలిపారు.స్క్రబ్ టైఫస్ అంటే ఏమిటి అన్న దానిపై వాసు వివరిస్తూ స్క్రబ్ టైఫస్ అనేది చిగ్గర్స్ అనే చిన్న కీటకాల లాంటి పురుగుల ద్వారా వ్యాప్తి చెందే బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అని,వీటిని మీరు సాధారణంగా మీ కళ్ళతో చూడలేరు. ఈ పురుగులు పొదలు, గడ్డి మరియు వ్యవసాయ భూములలో నివసిస్తాయి అని కుట్టినప్పుడు,



అవి మనుషులులకు ఇన్ఫెక్షన్‌నువ్యాపింపజేస్తాయిఅనిగా ఒకసారి వ్యాధి సోకిన తర్వాత, 6–21 రోజుల్లోపు తీవ్రమైన జ్వరం, చలి, తలనొప్పి మరియు అలసట రావచ్చు అని చాలా మంది రోగులు కాటు ప్రాంతంలో ఎస్చార్ అని పిలువబడే నల్లటి, పొరలుగా ఉండే పుండును గమనిస్తారు, ఇది స్క్రబ్ టైఫస్ యొక్క ముఖ్యమైన సంకేతం అని వాసు తెలిపారు.ముందుగానే చికిత్స చేయకపోతే, ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలు మరియు ఇతర అవయవాలకు వ్యాపి చెందుతుంది అని వాసు అన్నారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు, చుట్టుప్రక్కల ప్రాంతాల వారు పాల్గొన్నారు.

# మహిళల భద్రత మా ప్రభుత్వ లక్ష్యం.



* ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా.

**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 9:**ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ అనేది గర్భిణీలిలకు ప్రసవానికి ముందు మరియు తర్వాత నాణ్యమైన సంరక్షణ, ప్రత్యేకించి హిమోగ్లోబిన్, రక్తపోటు మరియు మధుమేహం వంటి పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించి, రక్తహీనతను నివారించడం మరియు స్కానింగ్ వంటి ఉన్నత చికిత్సల కోసం రిఫర్ చేయడం ద్వారా, తల్లుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక ముఖ్యమైన పథకం. దీనిలో భాగంగా "ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలు కూడా తల్లికి ఆర్థిక సహాయం అందిస్తాయి.

గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన ప్రసవాలు జరిగేలా చూడటం, తల్లి మరియు శిశు మరణాల రేటును తగ్గించడం. గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా గారు ఆదేశాల మేరకు, ఈ శిబిరానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అదనపు సౌకర్యంగా ఉచిత భోజన వసతి అందించేందుకు శ్రీ కత్తిపూడి గ్రామానికి చెందిన రాజా వత్సవాయి బుచ్చి సీతమ్మ మహారాణి బహుదూర్ సత్రం వారు ముందుకు రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ భోజన సౌకర్యాలు, ఆసుపత్రిలో చేసిన ఏర్పాట్లు, వైద్య సేవలను సత్యప్రభ పర్యవేక్షించారు. అనంతరం శాసన శాసన సభ్యురాలు మాట్లాడుతూ,ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు రౌతులపూడి సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారు కాబట్టి గర్భిణీలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య భద్రత, సుఖ ప్రసవం కోసం చేపట్టిన వైద్య బృందం ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, హై రిస్క్ కేసుల గుర్తింపు, అవసరమైన వైద్యసలహాలులు ఇవ్వడం జరుగుతుంది ఆమె తెలిపారు.

మహిళల భద్రత, ఆరోగ్యం, ప్రసవానంతర సంరక్షణ మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు వైద్య సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి వృధాను అరికట్టలేరా..!

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 09:**త్రాగునీటి వృధాను అరికట్టలేరా అంటూ పలువురు ఆపోతున్నారు.సీతానగరం మండల కేంద్రమైన సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని శెట్టిబలిజ పేట దుర్గమ్మ తల్లి గుడి సమీపంలో కులాయి నీరు యదేచ్ఛగా వృధా అవుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు విమర్శిస్తున్నారు. జనసంచారంలో నీటి వృధా జరుగుతున్న ఎవరు గాని పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది. పలుమార్లు శెట్టిబలిజ పేట గ్రామస్తులు పంచాయతీఅధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదనినీటి వృధా అరికట్ట లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారుల స్పందించి నీటి వృధాను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.



# అగ్ని ప్రమాదం బాధితులు కు డైమండ్స్ లయన్స్ క్లబ్ సహకారం..



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 09.**తాడేపల్లిగూడెం 15 వ వార్డు సవిత్రుపేట లో జరిగిన 5 తాటియాకుల ఇల్లు అగ్ని ప్రమాదం లో లో కుటుంబం కు స్థానిక నాయకులు మర్నీడి వెంకన్న గారి సూచనలు మేరకు తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
బియ్యం.నిత్యావసర వస్తువులు. దుస్తులు లయన్స్ 316 జీ జిల్లా గవర్నర్ లయన్ ఎన్ వీవీఎస్ పాపారావు నాయుడు చేతులు మీదుగా అందించారు పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణం రాజు ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమం లో మద్దుకూరి మెహర్ ప్రసాద్ ఆరేపల్లి ఉమా మహేశ్వరరావు, సత్తిబాబు ఆకుల సతీష్. అపర్ణ ప్రసాద్ మానేపల్లి కిరణ్ గాజుల మురళీ కృష్ణ వెంకటేశ్వరరావు బాబురావు. స్థానికులు తమ్మబత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు

# పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 09:**సీతానగరం మండలంలోనిచిన కొండేపూడి గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ మోడల్ ప్రైమర్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నాడు దాతలు సొసైటీ చైర్మన్ కాండ్రు శేఖర్ మెగా మైక్ భాస్కరరా
వు ఐదువేల రూపాయలు క్రీడా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూక్రికెట్ టెన్నిస్ బాల్ మొదలగు క్రీడలలో బాగా రాణించి పాఠశాల మరియు గ్రామం ప్రతిష్టలు పెంచడం వల్ల వారిని క్రీడలలో అన్ని విధాలుగా ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ క్రీడా సామాగ్రిని పాఠశాలకు అందిస్తున్నట్లు వారు తెలియ
జేశారు. విద్యార్థులు ఇంకా మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల రాజు మాట్లాడుతూ పాఠశాలకు క్రీడ సామాగ్రిని ఎంపిక చేయడం పట్ల దాతలను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పి. ఉదయ భాస్కరం, టిఎల్ఎం జ్యోతి, సిహెచ్. వెంకటలక్ష్మి,విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ రహదారులు అభివృద్ధి.

కిర్లంపూడి ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ రహదారులు అభివృద్ధి సాధ్యపడుతుందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం నుండి భూపాలపట్నం వరకు కోటి 80 లక్షల రూపాయలతో ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో నిర్మిస్తున్న బి టి రోడ్డు నిర్మాణం పనులను పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాశంకర్ తో కలిసి ఎంపీపీ తోట రవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు.ముఖ్యంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, లింక్ రోడ్లు నిర్మాణ పనులు వేగవంతం జరుగుతున్నాయన్నారు.అందులో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శరవేయంగా సాగుతున్నాయని తోటరవి తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు పనులు చేపట్టామని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఎన్నో సంవత్సరాలుగా నుండి భూపాలపట్నం వెళ్లే రోడ్డు ఎంతో అద్వానంగా తయారవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడమే కాకుండా, రోడ్డు పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు

# కూటమి పార్టీల ఆధ్వర్యంలో ధర్మవరం నుండి అమరావతి వరకు యాత్ర

* ఈ 25 వ తేదీన మాజీ ప్రధాని అటల్ సుపరిపాలన దినోత్సవం గా ప్రకటించిన కేంద్రం
* నగరంలో మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహం ఏర్పాటు
* మీడియా సమావేశంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9:**దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా ఈనెల 11 తేదీ నుండి 25 తేదీ వరకు దేశంలో సుపరిపాలన దినోత్సవం గా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తెలిపారు.దేశంలో సుపరిపాలన ప్రారంభించింది అటల్ బిహారీ వాజ్ పాయే నని, ఆయన స్ఫూర్తిగా నేటి మోడీ వరకు దేశంలో అన్ని రంగాల్లో సుపరిపాలన, సమగ్ర స్వయం సమృద్ధి దిశ గా సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమము చిత్తశుద్ధిగా జరుగుతుందన్నారు. వాజ్పేయి శతజయంతోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ స్ఫూర్తిని దేశంలో చాటి చెప్పాలనే ఆకాంక్షతో కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ధర్మవరం నుండి అమరావతి వరకు సుపరిపాలన యాత్ర నిర్వహిస్తు న్నామన్నారు.వాజపాయి అజాత శత్రువని, 25 పార్టీలతో అలయన్స్ నడపడం అసాధారణమాన్నారు. వాజ్పేయి పరిపాలన పరిపాలించిన కాలంలో ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొందని, పోక్రాన్ అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం పాకిస్తాన్ కు బస్సుయాత్ర లతో ధైర్య, సాహసాలు, శాంతి యత్నాలు, దేశంలో స్వర్ణ చతుర్భుజి రోడ్డు మార్గాలు, నేడు ప్రధాని మోడీ కీ స్ఫూర్తినిస్తున్నాయని ఆయన బాటలోనే మోడీ నడుస్తున్నారని అన్నారు. దేశంలో ఎన్నో ఆర్థిక, సామాజిక సంస్కరణలు అమలు చేసిన నాయకుడు వాజ్ పాయ్ ని వాటిలో పనికి ఆహార పథకం, సర్వశిక్ష అభీయాన్ సంస్కరణలు ఎన్నో తీసుకువచ్చారన్నారు.శాంతి దూతగా, ధైర్యం ఉన్న నాయకుడిగా బిన్న నాయకత్వం ఉన్న వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పాయ్ అన్నారు. నేడు ఆర్థిక రంగంలో 4 వ స్థానానికి, రక్షణ రంగంలో సైతం స్వయం సమృద్ధి దిశగా తయారు కావడానికి వాజ్పేయి స్ఫూర్తి యే కారణమన్నారు.శతజయంతోత్సవాలను పరిష్కరించుకొని 21 వ తేదీన భారీ



బహిరంగ సభ లు నిర్వహించ తలపెట్టామని ఉదయం కాకినాడలో, సాయంత్రం రాజమండ్రిలో జరుగుతాయన్నారు. నగరంలో వాజ్పేయి విగ్రహం కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మీ సమావేశంలో బిజెపి నాయకులు ఏపీ ఆర్ చౌదరి, కొల్లి వెలసి హారికా ,నీరుకొండ వీరన్న, రామకృష్ణ, తగరం సురేషు , పడాల నాగరాజు, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మూడు రోజుల బూట్‌క్యాంప్ ప్రారంభం

★ ఆర్టీఐహెచ్ డైరెక్టర్ మేఘా స్వరూప్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9**
రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో బొమ్మూరులోనీ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో మంగళవారం ప్రారంభమైన మూడు రోజుల (స్పెషలైజ్డ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్‌టైమ్ నాలెడ్జ్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొన్నారు. అనంతరం స్పార్క్ కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 9 నుంచి 12 వ వరకు జరిగే ఈ బూట్ క్యాంప్ యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కారం, స్టార్టప్ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రూపొందించబడిందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఆర్టి ఐ హెచ్ డైరెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ "వన్ ఫ్యామిలీ – వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యానికి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దృష్టికోణానికి స్పార్క్ కీలక వేదికగా నిలుస్తుందన్నారు. సమస్యలను గుర్తించటం నుండి ప్రోటోటైప్ అభివృద్ధి వరకూ యువతను మార్గనిర్దేశం చేసే సామర్థ్యం ఈ ప్రోగ్రామ్‌కు ఉందన్నారు.
ఈ కార్యక్రమం లో పాల్గొనేవారికి నిపుణుల మార్గదర్శకత్వం, సాంకేతిక పరిజ్ఞానం, వనరులకు సులభ ప్రాప్యత, ప్రయోగశాలల వినియోగం, సామ ర్థ్యాభివృద్ధి వర్క్‌షాపులు వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. ఆవిష్కరణ ఆధారిత వృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని, ప్రాంతీయ అభివృద్ధితో పాటు జాతీయ పురోగతికి కూడా దోహదం చేస్తాయని పేర్కొన్నారు. రతన్ టాటా హబ్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సృజనాత్మక ఆలోచనలను వాస్తవిక పరిష్కారాలుగా మార్చాలని మేఘా స్వరూప్ విద్యార్థులను ప్రోత్సహించారు.
మొదటి రోజు సెషన్లలో సమస్య నిర్వచనం, కస్టమర్ సెగ్మెంట్ల గుర్తింపు, ప్రాక్టికల్ సొల్యూషన్లపై బ్రెయిన్ స్టార్మింగ్ అంశాలపై చర్చ జరిగింది. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ హక్కులపై విఠల్ కుమార్, ఐడియా జనరేషన్‌పై ఎడ్జ్ వన్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన శ్రీరామ్ కుమార్ రామదేవ్ నిర్వహించారు. పియర్ లెర్నింగ్, ఓపెన్ డిస్కషన్, ఐడియా ఎక్స్చేంజ్, ఇంటరాక్టివ్ చర్యలు విద్యార్థుల సృజనాత్మకతను రేకెత్తించాయి. సుమారు 120 మంది పాల్గొనడం ఈ కార్యక్రమంపై ఉన్న ఆసక్తికి నిదర్శనమన్నారు. తొలుత కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు, దిశా దృక్పథం, ఆవిష్కరణ అవకాశాలను హబ్ నోడల్ ఆఫీసర్ టి. సూర్యప్రకాశ్ వివరించారు.

# విభిన్న ప్రతిభావంతులలో మనోధైర్యాన్ని నింపేందుకే క్రీడలు

★ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9:**ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో విశ్వాసం, ధైర్యం, ప్రతిభను వెలికి తీయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం స్థానిక దానవాయిపేటలోని ఎస్.కె.వి.టి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన సి ప్రత్యేక అవసరాల విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆర్ఎంసి కమిషనర్ రాహుల్ మీనా ప్రారంభించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించి, క్రీడా మైదానంలో వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ,
ప్రత్యేక ప్రతిభావంతులైన చిన్నారుల్లో అపారమైన సృజనాత్మకత, ప్రత్యేక కౌశలాలు దాగి ఉన్నాయని, వారికి తగిన అవకాశాలు, సరైన వేదిక కలిగిస్తే విజయాలను అందుకుంటారన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో మానసిక బలం, సామాజిక సోపానాలు అధిగమించే ధైర్యం, స్ఫూర్తి కలిగిస్తాయన్నారు. క్రీడలతో పాటు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయన్నారు. శారీరక పరిమితులు ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ప్రతి ప్రయత్నం చేయడం వారిలోని నిజమైన బలమని అభినందించారు. వీరిని ప్రోత్సహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, శిక్షకులను కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు తెలిపారు.
కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ,
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అండగా నిలుస్తున్నాయన్నారు. అవకాశాలతో రాణించడం వారి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగాలంటే అధికారులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించాలని సూచించారు.
జిల్లాలోని వివిధ మండలాల్లో దృష్టి సంబంధిత లోపాల 363 మంది విద్యార్థుల్లో 41 మంది పూర్తి దృష్టి కోల్పోయిన వారు, 321 మంది తక్కువ దృష్టి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొన్నారని ఎస్ ఏ పిడి ఎస్. సుభాషిణి తెలిపారు. వీరిలో రాజమహేంద్రవరం అర్బన్ (61), రూరల్ (40), నిడదవోలు (36), రాజానగరం (48), గోకవరం (18), కోరు కొండ (19) మండలాల్లో ఎక్కువగా నమోద య్యాయన్నారు. ఈ గణాంకాలు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తరింపజేయాల్సిన అవసరాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయనీ జిల్లా పాఠశాల విద్యా అధికారి కే వాసు దేవరావు పేర్కొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు.

## నక్కా వెంకటరత్నం జీవిత పోరాటం
# దళిత, బహుజనులకు స్ఫూర్తి

★ కడియం మండలం పొట్టి లంక లో నక్కా వెంకటరత్నం ఘనంగా వర్ధంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9**
దళిత బహుజనుల హక్కుల సాధన కోసం, వారి జీవనాధారం కోసం జీవితాంతం పోరాటం చేసిన నక్కా వెంకటరత్నం దళిత బహుజనులకు స్ఫూర్తి ప్రదాతని బహుజన సమాజ్ పార్టీ
జిల్లా కో –కన్వినర్ నక్కా వెంకట రత్నరాజు అన్నారు. కడియం మండలం పొట్టి లంక ఫీల్డ్ లేబర్ సొసైటీ సొసైటీ సెక్రటరీ నక్కా వెంకటరత్నం 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుల మాలలతో ఆవిష్కరించి ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బహుజన సమాజ్ పార్టీ
జిల్లా కో –కన్వినర్ నక్కా వెంకట రత్నరాజు మాట్లాడుతూ, దళితుల అభివృద్ధి కోసం, పొట్టిలంక గ్రామములో 1948వ సంవత్సరంలోఎఫ్. ఎల్. సి సొసైటీ ని స్థాపించారన్నారు. వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగంగా 1978 లో 12ఎకరాలు భూమిని సాధించి 5ఎకరాలు స్మశాన వాటికకు, 2ఎకరాలు ముస్లింలకు, 50సెంట్లు రజకులకు, 6 ఎకరాల పంట భూమిని దళిత పేటలోని 200 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 3సెంట్లు పంచిపెట్టడం జరిగిందన్నారు. దళిత పేటలో స్కూల్ , కమ్యూనిటీహాల్ ల నిర్మాణానికి స్థలం కేటాయించారన్నారు. 1976 ఎఫ్. ఎల్. సి సొసైటీ రేషన్ షాపు కేటాయించ రన్నారు. 1977లో పోరంబోకు భూముల కోసం ఎస్సీలకు, ఓ సిలకు మధ్య పోరాటం చేపట్టిన పోరాటంలో గ్రామములో ఓసీలపై సెక్షన్ 107 కేసులు పెట్టడంతో సమస్య పరిష్కరమైంద న్నారు. 1976సం. ఎఫ్. ఎల్. సి సొసైటీ ద్వారా లంక భూములను 80 మందికి ఒకో క్కరీ కి 0.50 సెంట్లు భూమిని కేటాయించి, పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పించడం లో కృషి చేశారన్నారు. పంట పండించుకొనుటకు ఆయిల్ ఇంజిన్లు, ఫిల్టర్ పాయింట్లు, కరెంటు మోటార్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వెంకటరత్నం సాధించార న్నారు .దళితుల జీవన ఆధారం నిమిత్తం పాడి గేదెలు, కోళ్ల ఫారంలు, కిరాణా షాపులు సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుభాకర్,బదుగు సత్తిబాబు ,నక్క చంటి బాబు, కప్పల భాస్కర్ , నక్క దాసు బడుగు చిన్న సత్తిరాజు,రేముళ్ళ సంజేరావు ,నక్క ళ్ళ జీవన్ దాసు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్ట్ బయట న్యాయవాదులు

★ కోటి సంతకాల సేకరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 9**
కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేట్ పరంచేసే ప్రక్రియను రద్దు చేయలని, వైసీపీ నగర శాఖ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ల ప్రయివేట్ పరం చేసే ప్రయత్నాలను ఆపాలని, న్యాయవాదులుడిమాండ్ చేసారు. తూర్పు గోదావరి జిల్లా లోని రాజమహేంద్రవరం న్యాయవాదులు జిల్లా కోర్ట్ బయట వై ఎస్ ఆర్ సి పి లీగల్ సెల్ న్యాయ వాదులు సంతకాల సేకరణ కార్యక్రమం చేప చేపట్టారు. ఈ కార్యక్రమం లో పి వి వి ఎస్ బి రాజు, సాదిక్ హుస్సేన్, హస్సిన బేగం, డి వి వి త్రినాద్ రూపా రాజేశ్వరి, సుమన్ పాల్, జంగా రాజశేఖర్, కే ఎస్ వి ఎస్ రాజు, బడుగు రాజు, కే నంద, చెరుకూరి రామారావు చౌదరి, ఫిలిప్,వీర రాజు, ఎం ఏ బాషా, సి పి ఆర్ రెడ్డి, బడుగు ముసలయ్య, ఎస్ నాగేశ్వరావు, అనూష, ధర్మ, సునంద, తదితరులు పాల్గొన్నారు



# వార్షిక తనిఖీలు నిర్వహించిన ఎస్పీ నరసింహ కిషోర్



**కొవ్వూరు, పెన్ పవర్, డిసెంబర్ 9:**తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో గల ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్, నిడదవోలు సర్కిల్ ఆఫీసులకు వార్షిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్. ఈ సందర్భంగా కొవ్వూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి డి.దేవకుమార్, నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ పివిజి తిలక్, సబ్ ఇన్స్పెక్టర్లు జిల్లా ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికినారు. ఈ వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ లో నిర్వహించే పలు రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇల్లు విడిచి ఊరు వెళ్ళే సమయంలో పోలీసులను ఆశ్రయించి ఎల్ హెచ్ఎంఎస్ కెమెరాలను తమ తమ ఇంట్లో అమర్చుకోవాలని, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా దొంగతనాలను అరికట్టేందుకు సులభతరం అవుతుందని అన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశలకు పోయి రకరకాల యాప్ ల ద్వారా, ఫోన్ ద్వారా వచ్చే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఈ మధ్యకాలంలో రోజు రోజుకి పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలపై పోలీసు వ్యవస్థ మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. రానున్న పండుగ నేపథ్యంలో పేకాట, కోడిపందాలు, గుండాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా వ్యాప్తంగా అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను పరిగణనలో తీసుకొని బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# రైతు కూలీల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి మాదాల

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 9:** రైతు కూలీల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి మాదాల నారాయణ స్వామి అని కామ్రేడ్ మరుకుర్తి
యేసు అన్నారు. పీడిత ప్రజల నాయకులు మాదాల నారాయణస్వామి వర్ధంతి సభను జగ్గంపేట భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మరుకుర్తి యేసు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభకు ప్రధాన వక్త లు సిపిఐ (ఎమ్ యల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.దుర్గాప్రసాద్, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రదీప్ నాయుడు హాజరయ్యారు. కామ్రేడ్ నారాయణస్వామి పార్లమెంటు సభ్యులుగా, అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షులుగా రైతులు కూలీల కోసం ఎన్నో పోరాటాలు చేసి వారికోసం ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరులయ్యారన్నారు. కామ్రేడ్ నారాయణస్వామి సంతాప సభలో దేశంలో రాష్ట్రంలో పలుచోట్ల ఈ సందర్భంగా జరుగుతున్నాయని ఆయన చూపిన రైతాంగ సమస్యల పోరాటం కూలి రేట్లు పెంపు కోసం జరిగిన పోరాటాల్లో ఆయన చూపిన స్వరవను తీసుకుని పోరాడాలని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు గంటా బాలరాజు



అన్నారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ సభ్యులు రాగుల రఘువులు, కార్మిక సంఘం నాయకులు ఎం.బాబురావు, గరక దుర్గారావు, సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ నాయకులు సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ నాయకులు, దార్ల భీమరావు, దేవి, చిన్నారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఏఎంసీ వైస్ చైర్మన్ మంగామణి




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:**రావూరుపాడు పాఠశాలలో ఐదు విభిన్న రంగాల్లో అర్థవంతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, విద్యా వనరుల బలోపేతం వంటి అంశాలను కేంద్రీకరించి రూపొందించిన ఈ ప్రాజెక్టులు పాఠశాల సమాజంలో ఎంతో మంచి స్పందన పొందాయి. హరిత భీమ్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి విత్తనాల నాటడం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల, చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంచారు. విద్యార్థులు సమస్య పరిష్కార నైపుణ్యం, టిమ్‌వర్క్, క్రియాశీలతను పెంపొందించేందుకు స్కిల్ క్వెస్ట్ హంట్ కార్యక్రమంలో ట్రెజర్ హంట్ గేమ్‌ను నిర్వహించారు. పజిల్స్, హింట్లు, లాజికల్ ఆలోచనలతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల విద్యా సదుపాయాలను మెరుగుపరచడానికి విద్యా ప్రింట్స్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక ప్రింటర్ అందజేశారు. ఇది విద్యార్థుల పనులు, నోట్స్, పరీక్ష పేపర్లు, అధ్యయన పదార్థాలను సులభంగా అందించడానికి ఎంతో ఉపయోగపడుతుంది.
శుద్ధజల్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక వాటర్ ప్యూరిఫైర్ అందించి విద్యార్థులు స్వచ్ఛమైన త్రాగునీటిని పొందేలా చేశారు. ఇది ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన అడుగుగా నిలిచింది. చదువుపై ఆసక్తి పెంచేందుకు ఇంగ్స్ ఆఫ్ వర్డ్స్ కార్యక్రమంలో పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల లైబ్రరీకి పలు పుస్తకాలు అందజేసి, విద్యార్థుల్లో చదువు అలవాటు, జ్ఞానాభివృద్ధి పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. రావూరుపాడులో నిర్వహించిన ఈ ఐదు ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణకు దోహదపడ్డాయి. సభ్యుల సమన్వయం, పాఠశాల సిబ్బంది సహకారం ఈ సేవా కార్యక్రమాలకు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. సమాజ సేవ పట్ల అంకితభావంతో ఈ కార్యక్రమం భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలను కొనసాగించనుంది. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రేఖపల్లి మంగామణి, మాజీ ఎంపీటీసీ రేఖపల్లి ముత్యాలరావు, తోట రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడి విగ్రహం ఏర్పాటు- యువతకు చరిత్ర అవగాహన

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 9 :**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు , నేటి యువతరానికి అగ్నికుల క్షత్రియ పెద్దల గొప్పదనం తెలియజేయడం అవసరం. 17వ శతాబ్దంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని నిర్మించిన పినపోతు గజేంద్రుడి విగ్రహాన్ని వాడపల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహం భక్తుల కోసం సెల్ఫీ పాయింట్‌గా తీర్చిదిద్దుతామని, అగ్నికుల క్షత్రియులు సంతృప్తి వ్యక్తం చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతాయన్నారు.
రావులపాలెం శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జరిగిన అగ్నికుల క్షత్రియ సమావేశంలో జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి తదితరులు పాల్గొన్నారు. సత్యానందరావు, సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు అనే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాన్ని గుర్తుచు చేసి, పేద ప్రజలకు ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు ఉంటుందని తెలిపారు. మత్స్యకారులకు ప్రత్యేకంగా అందుతున్న ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు, మరియు ఉప్పు నీరు సమస్య పరిష్కారం కోసం కొనసాగుతున్న చర్యల వివరాలను కూడా తెలియజేశారు.



# కుక్క కరిసిందని ఫోన్ చేస్తే నర్సు దారుణ వ్యాఖ్యలు..

- వైద్య ఆరోగ్యశాఖలో ఎంఎల్‌హెచ్‌పీ నిర్వాకం..
- నువ్వేమైనా సీఎం చంద్రబాబు నాయుడువా అంటూ ఎటకారం..

**అల్లవరం,పెన్ పవర్, డిసెంబర్:**కుక్కకాటుకు గురైన ఓ మహిళకు ప్రాధమిక చికిత్సకోసం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీకు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా నువ్వేమైనా సీఎం చంద్రబాబు నాయుడు వా అంటూ ఎటకారంగా మాట్లాడడంపై బాధితురాలు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసింది.. ఈ సంఘటనకు సంబందించి బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అల్లవరం మండలం బోడసకుర్రులో అంగన్ వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న దొమ్మేటి కృష్ణవేణి డ్యూటీకు వెళ్తుండగా వీధి కుక్క దాడిచేసి కరిచింది.. దీంతో ఆమె తీవ్ర భయభ్రాంతులకు గురయ్యింది. దీనిపై స్థానికులు అది పిచ్చికుక్క అని చెప్పడంతో మరింత భయభ్రాంతులకు గురై ఆందోళనకు గురైంది.. ఈక్రమంలోనే వెంటనే గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీగా విధులు నిర్వర్తిస్తున్న విజయ కు ఫోన్ చేయగా ఆమె ఎత్తలేదు. ఇలా మూడు సార్లు ఫోన్ చేసినా ఎత్తకపోగా అంతలో అక్కడికి వచ్చిన బాధితురాలి భర్త కూడా ఎంఎల్ హెచ్‌పీ విజయకు ఫోన్ చేశాడు. చివరకు నాలుగు సార్లు చేయగా ఫోన్ లిఫ్ట్ చేసిన ఎంఎల్‌హెచ్‌పీ తీవ్ర అసహనం ప్రదర్శిస్తూ కుక్క కరిస్తే వెంటనే ఫోన్ ఎత్తేయాలా..? నవ్వు ఏమైనా సీఎం చంద్రబాబు నాయుడువా నువ్వు ఫోన్ చేసిన వెంటనే ఎత్తేయడానికి అంటూ దారుణంగా మాట్లాడిందని వాపోయింది. తాను వచ్చే దాకా ఉంటే ఉండు లేకుంటే మానేయ్ అని ఫోన్ పెట్టేసిందని తెలిపింది. దీంతో చేసేది లేక స్థానికులు, భర్త సాయంతో అల్లవరం 30 పడకల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నట్లు తెలిపింది. సాటి ఉద్యోగి అని కూడా చూడకుండా ఇంత దారుణంగా మాట్లాడిన నర్సు విజయ పై చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

గోడిలంక పీహెచ్‌సీ సిబ్బంది అంటేనే నిర్లక్ష్యమా...?

గోడిలంక పీహెచ్‌సీ అనగానే సిబ్బంది వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పీహెచ్‌సీ సిబ్బంది విధి నిర్వహణలో అలక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నందుకే అదనపు డాక్టర్ బాలరాజుపై సిబ్బంది తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే డాక్టర్‌ను వేరే పీహెచ్‌సీకు డిప్యుటేషన్‌పై వెళ్లేలా రాజకీయ పైరవీలు చేయించారని, ఆస్థాయిలో ఇక్కడ రాజకీయాలు ఉన్నాయంటున్నారు. ఇప్పుడు తాజాగా బోడసకుర్రు ఎంఎల్‌హెచ్‌పీ ఓ పేషెంట్‌పై దారుణ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. అయినా ఉన్నతాధికారులు ఈ పీహెచ్‌సీపై దృష్టిపెట్టి చక్కదిద్దడంలేదని స్థానికులు మండిపడుతున్నారు.



# పాసింజర్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా "మొఖమాటి"...



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 9 :**కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ ప్యాసింజర్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నిక మంగళవారం అత్యంత రసవత్తరంగా, ఉత్కంఠత మధ్య సాగింది. రహస్య బ్యాలెట్ పేపర్ ద్వారా సంఘ సభ్యులు ఓటింగ్ లో పాల్గొని ప్రెసిడెంట్ ను ఎన్నుకున్నారు. మొఖమాటి నాగేశ్వరరావు ఆవు దూడ గుర్తు, చొంగా శ్రీను బస్సు గుర్తుపై పోటీ చేశారు. 369 ఓట్లు పోలవ్వగా మోకమాటి నాగేశ్వరరావుకు 192 ఓట్లు ,చొంగ శ్రీనుకు 177 ఓట్లు పోలయ్యాయి. 15 ఓట్లు మెజార్టీతో మొఖమాటి నాగేశ్వరరావు ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యాడు. ప్రెసిడెంట్ పదవికి మాత్రమే పోలింగ్ జరిగింది. పోలింగ్ అధికారులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారపు వెంకటేశ్వరరావు పెదపాటి ధర్మరాజు వ్యవహరించారు. కార్యవర్గం వివరాలు, ప్రెసిడెంట్ మొఖమాటి నాగేశ్వరరావు, కార్యదర్శి తిగురుపల్లి రాజారత్నం, ట్రెజరర్ ఎల్లపు అప్పలరాజు, యూనియన్ పెద్దలు పిల్ల వెంకటేశ్వరరావు, గోకరకొండ శ్రీను, శరకనం వెంకటరమణ, గంధం వీరన్న, పేరారపు సుందరం, రెడ్డి కామేశ్వరరావు, కొటికల రాముడు, వనం గంగాధర్, ఎల్లపు బాబి, చిటికెన చల్లారావు, తదితరులు పాల్గొన్నారు. కోరుకొండ ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కోరుకొండ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్ఐలు సత్యనారాయణ, రంగారావు పోలీస్ సిబ్బంది గొడవలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.ు

# క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 9.** నియోజకవర్గస్థాయిలో ఈనెల 14వ తేదీన మెగా క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి. నల్లజర్ల నుండి పోతవరం వెళ్లే రహదారి ప్రక్కనున్న ఖాళీ స్థలంలో ఈ వేడుకలు జరగనున్నాయి. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుండి సుమారు 20,000 మంది క్రైస్తవ సోదరులు హాజరవుతారని భావిస్తున్నారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి బుధవారం సభ ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు నిలిపే ప్రదేశం వలన రాకపోకలకు ఎవరికి ఇబ్బంది కలక్కుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మా రాజు, పలువురు క్రైస్తవ మత పెద్దలు ఉన్నారు.ం

# జాతీయ రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 9:** జాతీయ రహదారి 365 బిబి నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.ఆంధ్ర రాష్ట్రం బోర్డర్ నుంచి పట్టిసీమ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి లోని తాటాకులగూడెం వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు కుమార్ తో మంగళవారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలపై జాతీయ రహదారి విభాగాధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు

# ఏలూరు నగరంలో ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ



- రూ.2కోట్ల 65 లక్షల నిధులు మంజూరు
- ఆర్.అండ్‌బి ఇంజనీర్ శేషుకుమార్ వెల్లడి

**ఏలూరు డిసెంబర్ 9 పెన్‌పవర్ :** ఏలూరు నగరంలో రెండు రోడ్ల నిర్మాణానికి స్దానిక శాసన సభ్యుల కృషితో రెండు రోడ్ల నిన్మాణానికి రూ.2కోట్ల 65లక్షల నిధులు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని రోడ్లు భవనాల శాఖ ఏలూరు మండలం సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.శేషుకుమార్ పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు.ఈ నిధులతో ఏలూరు నగరంలో పాత బస్టాండ్ నుంచి గూడ్స్ షెడ్ రోడ్,సిఆర్‌పి రోడ్ల ప్యాచ్ వర్క్,2.35 2.35 కిలోమీటర్ల మేర ప్యాచ్ వర్క్,బిఎం వేసి రెండు లేయర్లతో కొత్త రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు రూపొందించామని, అనుమతులు వచ్చాయని తెలిపారు.ప్రభుత్వ ఆమోదంతో లభించిందని,టెంటర్లు నిర్వహించామని,ఈ రెండు రోడ్లకు ఇటీవల ప్యాచ్ వర్క్ పనులు చేశామని,ఉన్నతాధి కారులు ఆదేశాల మేరకు జనవరి నెలలో పనులు ప్రారంబిస్తామన్నారు.నగరంలో ప్రధాన ట్రాఫిక్ కలిగిన ప్రాంతాలు కాబట్టి తొందరగా పనులు ప్రారంభించి రోడ్ల నిర్మాణాలు చేస్తామని వివరించారు.గజ్జెల వారి చెరువు రోడ్,జ్యూట్ మిల్లు వంతెన నుండి టటకలూరు కలిపే రోడ్లు ఉన్నాయన్నారు

రోడ్ల మాన్యువల్ నిర్వహణకు సంభందించి :

ఏలూరు నియోజక వర్గం అర్బన్,రూరల్ పరిధిలో ఉన్న రోడ్ల 19 రోడ్లు 90 కిలోమీటర్ల విస్తీర్ణంలోఉన్నాయని వీటి మాన్యువల్ మెయింట్ నెన్స్‌కి రూ.10 లక్షల నిధులు జంగిల్ క్లియరెన్స్,హైబెర్మ్‌లు తీయడానికి మంజూరయ్యాయని వీటిని ఈ ఏడాది డెసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారుల ఆదేశాల మేరకు ఆపనులు నిర్వహిస్తున్నామని ఏఇ శేషుకుమార్ వివరించారు.

# సర వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్.

- రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీస్ బాయిలర్స్ ఇన్సూరెన్స్ మరియు మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ డిసెంబర్ 09.**కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు వెల్లువలా వస్తాయని తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీస్ బాయిలర్స్ ఇన్సూరెన్స్ మరియు మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం ఆయన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి.4 లో భాగంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అని అన్నారు. అభివృద్ధిలో భాగంగా దాతల సహకారంతో జడ్పీ హైస్కూల్, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం వంటి అనేక అభివృద్ధి పనులను చేయడం హర్షణీయమని కొనియాడారు. రానున్న కాలంలో అనేక పెట్టుబడులు తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి వచ్చే అవకాశం మెండుగా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో ఆంధ్రప్రదేశ్ ను సువర్ణ ఆంధ్రప్రదేశ్ గా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఇంచార్జ్ సువర్ణ రాజు



**గోపాలపురం ,పెన్ పవర్, డిసెంబర్ 9.** ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. గోపాలపురం మండలంలోని గంగోలు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో సువర్ణ రాజు మంగళవారం పర్యటించారు. ఆయా గ్రామాల జనసేన పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జనసేన వీర మహిళ పెండ్యాల బేబీ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే సువర్ణ రాజు దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ భూమి సమస్యల వద్దకు ఆయన వెళ్లి నేరుగా పరిస్థితిని సమీక్షించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ప్రగడ రాంబాబు, జి ఫణీంద్ర,మందపాటి సాయి, పుట్టపు రాము, రాజేష్, శ్రీను, వాసు, మందపాటి శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి కంప్యూటర్లు వితరణ.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 09:**మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శిక్షణ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు కంప్యూటర్లు, ఒక ఎల్ఈడి టీవీ, ఒక మొబైల్ వితరణ చేసారని లైబ్రేరియన్ నమశ్శివాయ మంగళవారం తెలిపారు. వీటిని ఆ సంస్థ సుమారు రూ. 1.05 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి గ్రంథాలయ పాఠకులకు అందుబాటులోకి తీసుకుని వచ్చిందని ఆయన వివరించారు. ఈ విధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు డిజిటల్ అక్షరాస్యత కొరకు జిల్లాలో 20 గ్రంథాలయాలకు ఈ విధమైన సహకారాన్ని శిక్షణ సంస్థ అందించినట్లు తెలిపారు. దీంతో పేద విద్యార్థులు ఉచితంగా కంప్యూటర్ను వినియోగించుకుంటూ విద్యను అభ్యసించవచ్చని ఆయన తెలిపారు. అలాగే శిక్షణ సంస్థ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్ ఐ శ్రీనివాస్ ను కలిసిన బిజెపి నాయకులు...

# బిజెపి నాయకులు తనకాల శ్రీనివాసు నాయుడు..



**కోరుకొండ, పెన్ పవర్,డిసెంబర్ 9:**కోరుకొండ మండలానికి నూతనంగా వచ్చినటువంటి ఎస్ఐ శ్రీనివాస్ ను కోరుకొండ మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వ కంగా కలిశారు. మంగళవారం బిజెపి నాయకులు ఆత్మనిర్బర భారత్ మండల కన్వీనర్ తనకాల శ్రీనివాస్ నాయుడు, పచ్చారి నరసింహమూర్తి తగరంపూడి గణపతి, పెనకటి రాంబాబు, తదితరులు ఉన్నారు.

# తాడువాయిపై నిర్వాసితులకు అపోహాలొద్దు...

సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 9.**పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పునరావాసం కోసం ప్రభుత్వం తాడ్వాయి గ్రామం మాత్రమే సిద్ధం చేసిందని అది వద్దని వేరేది కావాలని కోరుకునే నిర్వాసితులు తమ అభ్యర్థనను తెలియజేస్తే ప్రభుత్వం మరో ప్రాంతాన్ని ప్రతిపాదించే వరకు హోల్డ్ లో పెడతామని సబ్ కలెక్టర్ శుభం నోక్వల్ స్పష్టం చేశారు.ఇప్పటికే ప్రభుత్వం మౌలిక వసతులు తాడ్వాయిలో కల్పించిందని, ఎలాంటి ఇబ్బందులు లేవని ఎలాంటి అపోహలకు గురికా వద్దని వివరించారు.అర్హత ఉండి గతంలో ఆర్ అండ్ ఆర్ కు దరఖాస్తు చేసుకోలేని వారి కోసం నేటి నుంచి ఒక ప్రత్యేక టీం పర్యవేక్షిస్తుందని అన్ని ఆధారాలతో వారి వద్ద నమోదు చేసుకోవచ్చని అన్నారు.ప్రజల్లో ఉన్న గందరగోళాన్ని నివృత్తి చేసే క్రమంలో మంగళవారం పోలీసు గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన గ్రామసభలో పై విషయాలు స్పష్టం చేశారు.ఈ గ్రామ సభకి టేకులబోరు కూనవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకర అప్పారావు హత్య కేసులో రెండో వ్యక్తి అరెస్టు.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 9:** కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన కాకర అప్పారావు హత్య కేసులో ఎ 1కూళ్ల రాజు తమ్ముడు కూళ్ల నాగేశ్వరరావును అరెస్ట్ చేసినట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై.ఆర్.కె.శ్రీనివాస్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం భూపాలపట్నం గ్రామానికి చెందిన కాకర అప్పారావును 2024 లో జరిగిన గొడవల వల్ల పాత కక్షలతో ఈనెల 5 రాత్రి గ్రామంలో ఉన్న అంబేద్కర్ సెంటర్ వద్ద తన అన్నయ్య కూళ్ల రాజబాబుతో కలసి కాకర అప్పారావును ఇనుప రాడ్ తో దాడి చేసి హత్య చేసారు. దీంతో ఎ 1రాజబాబును ఇప్పటికే అరెస్ట్ చేయగా పరారిలో ఉన్న రాజబాబు తమ్ముడు ఎ 2 కూళ్ల నాగేశ్వరావును తమకు వచ్చిన సమాచారం మేరకు గోకవరం రోడ్డులోని జగ్గంపేట శివారు మోడల్ డిగ్రీ కాలేజీ బస్సు షెల్టర్ వద్ద అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.కాకర అప్పారావు హత్య కేసులో జగ్గంపేట సి ఐ, వై.ఆర్.కె శ్రీనివాస్,కిర్లంపూడి ఎస్ ఐ, జి సతీష్, ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించినందుకు పెద్దాపురం డి.ఎస్.పి,శ్రీ హరిరాజు అభినందించారు.



# కాకినాడలో పీఎంజీఎస్వై 25 సంవత్సరాల వేడుకలు ఘనంగా ప్రారంభం

**గ్రామీణ రహదారి అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ కట్టుబాటు**

**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 09:**ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్వై) పూర్తి చేసిన 25 వసంతాల సందర్భంగా జేఎన్టీయూ కాకినాడ అల్లూమ్ని ఆడిటోరియంలో రెండు రోజులపాటు జరిగే సెమినార్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో, జేఎన్టీయూ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఇన్‌చీఫ్ బి. బాలు నాయక్, వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్, ప్రొఫెసర్ ప్రసాద్‌రాజు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి పీఎంజీఎస్వై కీలక పథకం అని, 2000లో నిర్మించిన రోడ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రీలైనింగ్, వెడల్పు వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ బాలు నాయక్ మాట్లాడుతూ వాజపేయి ప్రారంభించిన ఈ పథకం గ్రామీణ భారతాన్ని అనుసంధానించే విస్తృత రహదారి నిర్మాణానికి దోహదపడిందని తెలిపారు. వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్ రాష్ట్ర టెక్నికల్ ఏజెన్సీగా తాము అందించిన సాంకేతిక సేవలను




గుర్తుచేశారు.కార్యక్రమంలో పలు ఎస్ఈలు, ఏపీపీఆర్డీ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే కఠిన చర్యలు తప్పవు.

* రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 09:**రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వల్ల మరణించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఇకపై హెల్మెట్ ఎవరు వాడకపోయినా కఠిన చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు. ఆలమూరు కొత్తూరు సెంటర్లో మంగళవారం ఆయన స్థానిక ఎస్సై జి.నరేష్ తో కలిసి హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలై మరణిస్తున్నారని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందువల్ల ఇకపై ఈ హెల్మెట్ వినియోగం పై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా హెల్మెట్ వాడకపోతే కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. దీనిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు.అందువల్ల కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. మేము నెమ్మదిగా వెళతాము ప్రమాదాలు ఉండవనుకోవడం తప్పని ఎదుటివారి వల్ల కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ హెల్మెట్ ను ఖచ్చితంగా వాడాలన్నారు. మనం వాడే సెల్ ఫోన్ భద్రతకే ఖరీదైన రక్షణ గార్డులు ఏర్పాటు చేస్తామని అలాంటిది ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున తలకు ఖచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సిఐ విద్యాసాగర్ సూచించారు.

# బ్రహ్మ కమలాలతో హనుమాన్ పూజ.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 09:**మండలంలోని చింతలూరు రావి చెట్టు వద్ద అభయాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామివారికి భక్తులు సమర్పించిన బ్రహ్మ కమలాలతో అర్చకులు పెదపూడి సత్యనారాయణాచార్యులు (సత్తిబాబు)విశేష అర్చన నిర్వహించారు. బ్రహ్మ కమలాలతో స్వామి వారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

# పారిశ్రామిక పార్కుల ఏర్పాట్లలో ఏపీ ముందంజ

* ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు డిసెంబర్ 9 పెన్ పవర్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక పార్కులో విషయమై లోక్ సభలో ఏలూరు ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ సమాధానం ఇస్తూ అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వెల్లడించారు. రాష్ట్రాల విధానాలకు అనుగుణంగా వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబడుతున్నాయని, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం, పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు ద్వారా కేంద్రం తన వంతు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చెయ్యబడ్డ పారిశ్రామిక పార్కుల వివరాలను మంత్రి సభకు వెల్లడించారు. కేంద్ర మంత్రి రాతపూర్వకంగా పార్లమెంటుకు సమర్పించిన వివరాల ప్రకారం 638 పారిశ్రామిక పార్కులతో ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, 527 పారిశ్రామిక పార్కులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 460 పారిశ్రామిక పార్కులతో రాజస్థాన్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ (వరంగల్) సహా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పెరల్ పార్కుల ఏర్పాటు జరుగుతోందని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

# జనసేన తీర్థం తీసుకున్న ఫాతిమారాణి




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 9.** గౌరీపట్నం కు చెందిన పాతిమారాణి జనసేన పార్టీ తీర్థం బుధవారం పుచ్చుకున్నారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర? రాజు ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు సమక్షంలో భీమవరంలో ఆమె పార్టీలో చేరారు. గోవిందరావు ఫాతిమకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జనసేన పార్టీ రోజురోజుకీ బలపడుతుందన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవలను ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. సువర? రాజు మాట్లాడుతూ తమ పార్టీ కి చెందిన జనసైనికులు సేవ పరమ అవధిగా భావిస్తున్నారన్నారు.

# పలువురికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్ డిసెంబర్ 9:** మండలంలో పలువురికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. కిర్లంపూడి మండలం గోనేడ గ్రామానికి చెందిన వీరంరెడ్డి రంగారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రమేష్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన దేశిరెడ్డి సత్తిబాబు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రమేష్ సత్తిబాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన అల్లం రాంబాబు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకుని రాంబాబుని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పైలా గోవిందు, వార్డు మెంబర్ గంధం వీరరాఘవమ్మ, పైలా దత్తయ్య, రేవూరి శ్రీను, కోలమూరు బుజ్జి, గంధం వెంకన్న,పలువురు జన సైనికులు ఉన్నారు.

# పలువురికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ.

**కిర్లంపూడి, పెన్ పవర్ డిసెంబర్ 9:** మండలంలో పలువురికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. కిర్లంపూడి మండలం గోనేడ గ్రామానికి చెందిన వీరంరెడ్డి రంగారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రమేష్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన దేశిరెడ్డి సత్తిబాబు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రమేష్ సత్తిబాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన అల్లం రాంబాబు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకుని రాంబాబుని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పైలా గోవిందు, వార్డు మెంబర్ గంధం వీరరాఘవమ్మ, పైలా దత్తయ్య, రేవూరి శ్రీను, కోలమూరు బుజ్జి, గంధం వెంకన్న,పలువురు జన సైనికులు ఉన్నారు.



## పల్లిపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 9:**ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌కుమార్‌తో కలిసి పల్లిపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతున్నదని,రైతులకు కనీస మద్దతు ధర అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. తేమ శాతం పరీక్షలు, తూకం యంత్రాల పనితీరు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను అధికారులు క్షుణ?ంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు.తేమ పరీక్షల్లో సాంకేతిక సమస్యలు, కొనుగోలు వేగం మందగింపు, సంచుల కొరత వంటి అంశాలను రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.జాయింట్ కలెక్టర్ భరత్ మాట్లాడుతూ,"రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుంది. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే ప్రయత్నాలు ఏవైనా జరిగినా కఠిన చర్యలు తీసుకుంటాం.అన్ని కొనుగోలు కేంద్రాలను రోజువారీగా పరిశీలిస్తాం" అని తెలిపారు. రైతుల ఖాతాల్లోకి చెల్లింపులు ఆలస్యం కాకుండా నేరుగా జమయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని పరిశీలనలో వెల్లడైంది. రైతులు జాయింట్ కలెక్టర్‌కు ధాన్యం కుచ్చు బహుమతిగా అందించగా,ఆయన ధాన్యాన్ని పరిశీలించి రైతులను అభినందించారు. ఈసందర్భంగా రైస్ మిల్లు ఆవరణలో రైతులు, తదితరులు జేసీ భరత్, విజయ్ కుమార్ లను సత్కరించారు.ఈ సందర్భంలో వ్యవసాయ అధికారి కె.బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె.రాంబాబు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు,రెవెన్యూ అధికారులు రాధాక ృష?, సత్యనారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి,పంచాయతీ కార్యదర్శి చాందిని,రాయుడు భాస్కరరావు, రైతు సేవా కేంద్రం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేల స్థావరంపై దాడి -ఎనిమిది మంది అరెస్ట్



**టి. నరసాపురం, పెన్ పవర్, డిసెంబర్ 9:**

మర్రిగూడెం గ్రామ శివారులో అక్రమంగా జరుగుతున్న కోడిపందేలు మరియు జూద కార్యకలాపాలపై అందిన సమాచారం మేరకు, టి. నరసాపురం ఎస్ఐ జయ బాబు పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ఎస్సై ఎం. జయబాబు ఆధ్వర్యంలో మరియు వారి సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించారు.కోడిపందేలు మరియు జూదంలో పాల్గొన్న ఎనిమిది మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేశారు.వారి వద్ద నుండి నగదు 9,100/- రూపాయలు,కోడి పుంజులు 3,కోడి కత్తులు 2 స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జయబాబు మాట్లాడుతూ మండలములోని ప్రజలకు గట్టి హెచ్చరిక జారీ చేశారు టి. నరసాపురం మండల పరిధిలో అక్రమంగా జూద కార్యకలాపాలు నిర్వహించినా లేదా వాటిలో పాల్గొన్నా, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడునని తెలిపారు.

ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

జూదం, కోడిపందేలు వంటి అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 కు లేదా 9440796676 కి తెలియజేయాలని ఆయన కోరారు.

# కాకినాడ జిల్లాలో డిసెంబర్ 10-21 వరకు టెట్ పరీక్షలు

* సజావుగా నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: డీఆర్వో వెంకటరావు



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 9:**జిల్లాలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పాఠశాల విద్య, రెవెన్యూ, ఆరోగ్యం, పోలీస్, విద్యుత్, మున్సిపల్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ నెల 10 నుంచి 21 వరకు నిర్వహించే టెట్ పరీక్షలకు కాకినాడ జిల్లాలో ఐదు కేంద్రాల్లో మొత్తం 9,659 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయని, విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు, వైద్య శిబిరాలు, పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులు ఉదయం సెషన్‌కు 8:30 లోపు, మధ్యాహ్నం సెషన్‌కు 1:30 లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఒరిజినల్ ఆధార్/పాన్/డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎంహెచ్‌ఓ డా. పృధ్వీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో భిక్షాటనం

* ట్రాన్స్‌జెండర్లకు సమగ్ర పునరావాసంపై దృష్టి
* కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 09:**
మున్సిపాలిటీ పరిధిలో భిక్షాటనం చేస్తున్న వారు, ట్రాన్స్‌జెండర్లను వృత్తి ఆధారిత జీవనోపాధికి తీసుకువచ్చే దిశగా పునరావాసం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు.కాకినాడ కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఎస్.ఎం.ఐ.ఎల్.ఈ పథకంపై ఆయన పరిశీలించారు. ఈ సమావేశానికి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ, అలాగే ఢిల్లీకి చెందిన రోజవనం ట్రస్ట్ సీఈవో ఎడ్విన్ ఆంటోనీ తదితరులు హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం చేసే వ్యక్తులు, ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించి, వారికి సరైన పునరావాసం, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎస్.ఎం.ఐ.ఎల్.ఈ పథకం కింద విద్య, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి,పునరావాసం వంటి సేవలను విస్తృత స్థాయిలో అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.రోజవనం ట్రస్ట్ సీఈవో ఎడ్విన్ ఆంటోనీ ఈ సందర్భంగా పథకం అమలు, లబ్ధిదారుల శ్రేయస్సు, సేవల విస్తరణ, అవగాహన కార్యక్రమాల బలోపేతంపై వివరించారు.సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, కేఎంసీ ఏడీసీ కేటీ సుధాకర్, మెప్మా పీడీ ప్రియంవద, కేఎంసీ సెక్రటరీ లక్ష్మి, టీపీఆర్ఓ శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com